KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :114 | సోమవారం 24 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## నేను కేసీఆర్ అంత మంచోడిని కాదు



తాను కేసీఆర్ అంత మంచోడిని కాదని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి కేటీఆర్. కరీంనగర్ బీఆర్ఎస్ సన్నాహక సభలో కేటీఆర్ మాట్లాడారు. 'ఇవాళ సన్నాహక సమావేశాన్ని చూస్తే బీఆర్ఎస్ ఎంత బలంగా ఉందో అర్థమైతుంది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన గడ్డ కరీంనగర్. తెలంగాణ సెంటిమెంట్ లేదన్న రోజున కేసీఆర్‌ను 2 లక్షల మెజారిటీతో గెలిపించి వాదాన్ని నిలబెట్టిన గడ్డ కరీంనగర్.

గత పదిహేను నెలలుగా అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రతిపక్షం బీఆర్ఎస్. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపమన్న నాయకుడు కేసీఆర్. ఇవాళ భూమికి జానెడున్నోడు కూడా ఎగిరెగిరి పడుతున్నాడు. వానపాములు బుసలు కొడుతున్నై, గ్రామసింహాలు సింహాలనుకుంటున్నై. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. బీజేపీ 1992లోనే ఒక్క ఓటు పేరు, రెండు రాష్ట్రాల పేరిట మోసం చేసింది. కాంగ్రెస్ మోసాలు చేస్తూనే ఉంటుంది .

## ఇకపై లైసెన్సులు రద్దు - పొన్నం ప్రభాకర్



## భారీ లాభాల్లో తెలంగాణ ఆర్టీసీ.. రూ.1,008.79 కోట్ల ఆదాయం!



## డీలిమిటేషన్ అంశంపై కేకే కీలక వ్యాఖ్యలు

● డీలిమిటేషన్ - రాజకీయ ఏకీకరణపై కొనసాగుతున్న వివాదం ● దక్షిణాది రాష్ట్రాల హక్కులు - బీజేపీ మౌనం ఎందుకు? ● హైదరాబాద్‌లో బహిరంగ సభ - రాబోయే రాజకీయ మార్పులకు శ్రీకారం?





## హైదరాబాద్ నుండి పోరాటం

పార్లమెంట్ స్థానాల పునర్విభజన ప్రక్రియలో దక్షిణాధి రాష్ట్రాలకు అన్యాయం జరుగే అవకాశాలున్నాయనే ఆందోళనల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశాన్ని రాజకీయంగా ఎదుర్కోవడంతో పాటుగా ప్రజల్లోనూ చైతన్యం కలిగించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. డీలిమిటేషన్ విషయమై తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో సమావేశమైన దక్షిణాధి రాష్ట్రాల సీఎంల సమావేశం తర్వాత.. ఇకపై ఈ మహత్తర కార్యక్రమానికి హైదరాబాద్ ఆకారం అందించనుంది అని ప్రకటించారు.

జాతీయ పార్టీగా ఉత్తర, దక్షిణాధి రాష్ట్రాలను, ప్రాంతాలను గౌరవిస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్రం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే పార్లమెంట్ స్థానాల్ని పునర్విభజించాలని చూస్తోందని మండిపడ్డారు. సమైక్య స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకునే తమకు.. కేంద్రం వైఖరి ఇబ్బందికరంగా మారిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే.. నిధుల కేటాయింపులో, వాటాల పంపకంలో ఎన్నో వివక్షలు చూపిస్తున్న కేంద్రం.. రానున్న రోజుల్లో పార్లమెంట్ స్థానాల్ని తగ్గించి మరింత హింసించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.


## కాంగ్రెస్ సర్కార్ అసమర్థ పాలనతోనే రైతులకు కష్టాలు

: హరీష్‌రావు



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన వర్షాలు, వడగండ్ల కారణంగా దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు.

## బెట్టింగ్ యాప్స్‌పై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం



ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడి ఎంతోమంది తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. వేలు, లక్షలు, కోట్లల్లో అప్పుల పాలవుతున్నారు. చివరికి ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. గతేడాది తెలంగాణలో బెట్టింగ్ యాప్స్‌కు బలై దాదాపు 1000 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ప్రమోట్ చేసిన పలువురు సినిమా సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అయితే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రమాదాల నుంచి పౌరులను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరైనా బెట్టింగ్ యాప్స్ మోసాలకు గురైన, లేదా మీకు కనిపించే బెట్టింగ్ యాప్స్‌పై ఫిర్యాదులు చేసేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఓ నెంబర్‌ను విడుదల చేసింది. 8712672222 నెంబర్‌కు వాట్సాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో తెలుసా?'




కేటీఆర్ ఓ పిలగాడంటూ వ్యాఖ్యానించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పదేళ్లు దక్షిణ తెలంగాణను కేసీఆర్ ముంచాడని.. కేటీఆర్‌కు జిల్లాకు వచ్చే హక్కే లేదంటూ వ్యాఖ్యానించారు. పాలకవీడు మండలం జానపహాడ్ లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో జగదీష్ రెడ్డికి తెలుసా అంటూ ప్రశ్నించారు.

## నేటిమాట

చాలా జాగ్రత్తగా ఉండటం అన్నది అన్నిటికంటే పెద్ద ప్రమాదం.




జవహర్ లాల్ నెహ్రూ

## బీజేపీ వైపు దక్షిణాది?.. అందుకే డీలిమిటేషన్ డ్రామా: కిషన్‌రెడ్డి



దేశంలో డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్ మీటింగ్ పెట్టారని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వాళ్ల చీకటి ఒప్పందానికి నిదర్శనమని ఘాటు విమర్శలు చేశారు.

## కేటీఆర్ సూచనతో నేను ఏకీభవిస్తున్నా.. డీలిమిటేషన్ పై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి



## బీఆర్ఎస్ అధినాయకుడికి దొంగనోట్లు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ ఉంది

● బీఆర్ఎస్ అధినాయకుడికి బీదర్‌లో దొంగనోట్లు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ ఉంది
● దొంగనోట్లు వ్యాపారం చేసి ఎన్నికల్లో దొంగనోట్లు పంచారు :బండి సంజయ్



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలను తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు బీదర్‌లో దొంగనోట్ల ముద్రణ ప్రెస్ ఉందని సంచలన ఆరోపణలు చేశారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



# హైదరాబాద్ నుండి పోరాటం

పార్లమెంట్ స్థానాల పునర్విభజన ప్రక్రియలో దక్షిణాధి రాష్ట్రాలకు అన్యాయం జరుగే అవకాశాలున్నాయనే ఆందోళనల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశాన్ని రాజకీయంగా ఎదుర్కోవడంతో పాటుగా ప్రజల్లోనూ చైతన్యం కలిగించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. డీలిమిటేషన్ విషయమై తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో సమావేశమైన దక్షిణాధి రాష్ట్రాల సీఎంల సమావేశం తర్వాత.. ఇకపై ఈ మహత్తర కార్యక్రమానికి హైదరాబాద్ ఆకారం అందించనుంది అని ప్రకటించారు.

జాతీయ పార్టీగా ఉత్తర, దక్షిణాధి రాష్ట్రాలను, ప్రాంతాలను గౌరవిస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్రం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే పార్లమెంట్ స్థానాల్ని పునర్విభజించాలని చూస్తోందని మండిపడ్డారు. సమైక్య స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకునే తమకు.. కేంద్రం వైఖరి ఇబ్బందికరంగా మారిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే.. నిధుల కేటాయింపులో, వాటాల పంపకంలో ఎన్నో వివక్షలు చూపిస్తున్న కేంద్రం.. రానున్న రోజుల్లో పార్లమెంట్ స్థానాల్ని తగ్గించి మరింత హింసించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

పుణ్యభూమి భారత్.. తూర్పు నుంచి పడమరకు, ఉత్తరం నుంచి దక్షిణాధి వరకు.. అంబేద్కర్ మహనీయుడు రచించిన రాజ్యాంగ స్ఫూర్తి కారణంగా సమైక్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. అలాంటి గొప్పవాళ్ల ఆలోచనల కారణంగానే దేశంలోని అన్ని ప్రాంతాలు సామాజిక న్యాయాన్ని, సమాన హక్కుల్ని పొందాయని వ్యాఖ్యానించారు. కానీ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్య కాంక్షతోనే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆరోపించారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన ద్వారాను రాజకీయ ప్రయోజనాల్ని ఆశిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పోరాటానికి సిద్ధం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డీ లిమిటేషన్ ను అస్త్రంగా ప్రయోగించి.. ఇక్కడి సమాఖ్య స్ఫూర్తిని, సమాన హక్కుల్ని విచ్ఛినం చేస్తామంటూ చూస్తూ మౌనంగా కూర్చోమంటూ ప్రకటించారు. ఉత్తరాధిని గౌరవిస్తామంటూ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అది డీ లిమిటేషన్ ఐనా, విద్యా వ్యవస్థపై పెత్తనమైనా.. కేంద్రం ఏకపక్ష, రాజకీయ ప్రయోజనాలతో కూడిన విధానాల్ని అంగీకరించేది లేదు స్పష్టం చేశారు.

డీ లిమిటేషన్ పై పోరాటంలో ధర్మ పోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టిందని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇక హైదరాబాద్ ఈ ఉద్యమానికి ఆకారం ఇస్తుంది ప్రకటించారు. న్యాయం జరిగే వరకు.. ధర్మం గెలిచే వరకు తమ పోరాటం ఆగిపోదని ప్రకటించి, అందర్ని ఆశ్చర్యపరిచారు.

సీఎం రేవంత్ రెడ్డి తాజా ట్వీట్ తర్వాత డీలిమిటేషన్ విధానంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఎలా ఉంటుందని స్పష్టంగా వెల్లడించినట్లైందంటున్నారు రాజకీయ నిపుణులు. రానున్న రోజుల్లో హైదరాబాద్ నుంచి కేంద్ర ప్రభుత్వంపై యుద్ధానికి సమాయత్తమవుతున్నారని స్పష్టం అవుతుందని చెబుతున్నారు. దక్షిణాధి రాష్ట్రాల సీఎంలను ఒక్కతాటి పైకి తీసుకువచ్చి.. కేంద్రం వైఖరిపై పోరాటం సాగించే ఆలోచనలు చేస్తున్నట్లుగా స్పష్టమవుతోంది.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో తెలుసా?'

కేటీఆర్ ఓ పిలగాడంటూ వ్యాఖ్యానించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పదేళ్లు దక్షిణ తెలంగాణను కేసీఆర్ ముంచాడని.. కేటీఆర్‌కు జిల్లాకు వచ్చే హక్కే లేదంటూ వ్యాఖ్యానించారు. పాలకవీడు మండలం జానపహాడ్ లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో జగదీష్ రెడ్డికి తెలుసా అంటూ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు జిల్లా పరిషత్‌లను గెలుస్తాం. ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని వైఎస్సార్ చొరవతో ప్రారంభించుకున్నాం. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం బాధాకరం. ఎస్ఎల్‌బీసీ సొరంగంపై సోమవారం సీఎం సమీక్షించనున్నారు. 85 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెల్లంలను కేసీఆర్ పూర్తి చేయలేదు" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 30న ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తున్నామని.. సీఎం చేతుల మీదుగా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. 80 శాతం ప్రజలు రేషన్ బియ్యాన్ని తినడం లేదు. రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు అమ్ముకుంటున్నారు. తెలంగాణలో 84 శాతానికి సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నాం" అని ఉత్తమ్ తెలిపారు.

## బీజేపీవైపు దక్షిణాది?.. అందుకే డీలిమిటేషన్ డ్రామా: కిషన్‌రెడ్డి

దేశంలో డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్ మీటింగ్ పెట్టారని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వాళ్ల చీకటి ఒప్పందానికి నిదర్శనమని ఘాటు విమర్శలు చేశారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ..'డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపం మరోసారి బయటపడింది. దక్షిణాదికి అన్యాయం చేసి బీజేపీ బలపడాలని అనుకోవడం లేదు. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే కుట్ర చేస్తున్నాయి. చెన్నై సమావేశానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వాళ్ల చీకటి ఒప్పందానికి నిదర్శనం. దేశంలో లేని సమస్యను సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. లేని డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నాయి.

తమిళనాడులో కుటుంబ, అవినీతి పాలన నడుస్తోంది. డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బీజేపీపై తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం. కుటుంబ, అవినీతి పార్టీలు మోదీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ఎలాంటి వివక్ష లేకుండా అన్ని రాష్ట్రాలు అభివృద్ధి జరగాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. తండ్రీకొడుకులు అక్కడ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. భాషల పేరు మీద దక్షిణాదికి అన్యాయం చేయాలని బీజేపీ అనుకోవడం లేదు. దక్షిణాది ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు డీలిమిటేషన్ మీటింగ్ పెట్టారు. కాంగ్రెస్ కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ, కర్ణాటకలో అధికారం బీజేపీదే. డీలిమిటేషన్ చేయాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాలి. ఇంకా జనాభా లెక్కల సేకరణే జరగలేదు' అని చెప్పుకొచ్చారు.

డీలిమిటేషన్ గురించి గతంలో ఉన్న చట్టాలు కాంగ్రెస్ తీసుకొచ్చినవే. ఏదో జరిగిపోతుందని కేటీఆర్, రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఆరు గ్యారంటీలపైన రేవంత్ దృష్టి పెడితే బాగుంటుంది. నిన్న జరిగిన సమావేశంలో ఆయా రాజకీయ పార్టీలు వారి స్వప్రయోజనం కోసం మాట్లాడుతున్నాయి. గతంలో ఇవే రాజకీయ పార్టీలు రాజ్యాంగం మారుస్తారని ప్రచారం చేశారు. ఏది జరిగినా ఏ ప్రాంతానికి అన్యాయం జరగదు. అవినీతి, కుటుంబ పార్టీలు చేస్తున్న వాటిని ప్రజలు తిప్పికొట్టాలి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య సయోధ్యని కుదుర్చే పనిలో ఎంఐఎం ఉంది అని వ్యాఖ్యలు చేశారు.

## నేను కేసీఆర్ అంత మంచోడిని కాదు : KTR

మొదటి పేజీ తరువాయి

ఇవాళ ఏం రైతును కదిలించినా ?కన్నీళ్లే వస్తున్నాయి. ఇవాళ రైతులకు కేసీఆర్ గుర్తుకొస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీ, అణిచివేత రాజ్యం. నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు. మనకు సమయం వస్తుంది. అప్పుడు అన్ని లెక్కలు తేలుస్తాం. విదేశాల్లో దాక్కున్నా పట్టుకొస్తాం. ఈ ప్రభుత్వం 5 డీఏలు బాకీ ఉంది. 16 నెలల్లో 6 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని యువత బాధ పడుతోంది. ఈ ఏడాది మొత్తం రజతోత్సవం చేసుకుందాం.

ఏప్రిల్ 27న ఆవిర్భావ సభకు అందరూ కదిలి రావాలి. దక్షిణ భారతానికి నష్టం వాటిల్లబోతోందని తమిళనాడు సదస్సు నిర్వహించింది. కుటుంబ నియంత్రణ పాటించినందుకు మనకు ఉత్తరాది నాయకులు ప్రాతినిధ్యం తగ్గించి దక్షాణాదిని చిన్నచూపు చూస్తున్నాయి. ఎక్కడెక్కడైతే జనాభా తగ్గిందో అక్కడ సీట్లు తగ్గిస్తామంటోంది.

అయోధ్య తలంబ్రాల పేరిట సెంటిమెంట్ పూసారు. అవి అయోధ్య వి కావు, ఉత్తినే. బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ని ఏదడిగినా శివం, శవం ముచ్చట తప్ప వేరే లేదు. బడి కట్టినా, గుడి కట్టినా బీఆర్ఎస్ నాయకులే కట్టారు. పదేళ్లలో కడుపులో సల్ల కదలకుండా చూసుకున్నాడు కేసీఆర్. తెలంగాణాలో దోచి ఢిల్లీకి కట్టబెడుతున్నారు. బీఆర్ఎస్ మీద ద్వేషం, అసూయ, ఆశ అనే అంశాలను ప్రయోగించి దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరం'అని పిలుపునిచ్చారు.

## భారీ లాభాల్లో తెలంగాణ ఆర్టీసీ.. రూ.1,008.79 కోట్ల ఆదాయం!

తెలంగాణ ఆర్టీసీ భారీ లాభాల బాట పట్టినట్లు అధికారులు చెబుతున్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పుల్లో ఉన్న రోడ్డు రవాణా సంస్థకు భారీ ఆదాయం చేకూరుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం అమలుతో గత రెండేళ్లుగా మహిళలకు 'జీరో' టికెట్లు ఇస్తోంది. 2023 డిసెంబరు 9 నుంచి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా.. వారికి ఛార్జీల మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే గత ప్రభుత్వంలో రోజువారీ ప్రయాణికుల సగటు 45.49 లక్షలు ఉండగా మహాలక్ష్మి పథకంతో 59.10 లక్షలు పెరిగినట్లు వెల్లడించారు.

రూ.1,008.79 కోట్ల లాభాలు..

ఈ మేరకు ఇటీవల ఈ సంఖ్య 13.61 లక్షలు దాటినట్లు తెలిపారు. దీంతో ఆర్టీసీ గత, ప్రస్తుత ఆర్థిక సంవత్సరాల్లో లాభాలబాట పట్టిందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.104.11 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. 2024-25లో జనవరి నాటికి రూ.529.20 కోట్ల లాభాలు రాగా.. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.709.29 కోట్లు రానున్నట్లు అంచనా వేస్తున్నారు. 2025-26లో రూ.1,008.79 కోట్ల లాభాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

మరోవైపు బడ్జెట్‌లో రవాణాశాఖ పద్దులపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సంస్థ సాధించిన ఫలితాలను, రానున్న ఆర్థిక సంవత్సరం లక్ష్యాల్ని రవాణాశాఖ వెల్లడించినట్లు తెలిపారు. ఇక 2025 ఫిబ్రవరి 28 నాటికి సంస్థ చెల్లించాల్సిన బకాయిలు రూ.9,897.55 కోట్లు ఉండగా.. ఇందులో బ్యాంకు రుణాలు రూ.2,719.71 కోట్లు ఉన్నాయన్నారు. ఉద్యోగులకు రూ.7,177.84 కోట్లు చెల్లించాల్సినవిగా పేర్కొన్నారు.


గతంలో మొత్తం ఆర్టీసీకి రూ.10,327.89 కోట్ల నష్టాలు వాటిల్లినట్లు వెల్లడించారు.

## ఇకపై లైసెన్సులు రద్దు

### : పొన్నం ప్రభాకర్

తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకనుండి కఠిన చర్యలు తీసుకోకున్నట్టు పేర్కొన్నారు. పదే పదే ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. ఆ తర్వాత వాటిని ఇన్నటికీ పునరుద్ధరించమని, వారు తరువాత ఏవైనా వాహనాలు తీసుకుంటే వాటికి రిజిస్ట్రేషన్లు చేయమని హెచ్చరించారు. త్వరలోనే ప్రభుత్వం ఈ నిబంధనను అమలులోకి తీసుకు వస్తుందని, ఇందుకు సంబంధించి జీవో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. మంత్రి పేర్కొన్న ఈ నిర్ణయంతో నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారికి భారీ షాక్ తగలనుంది. ఎనిసార్లు జరిమానాలు విధించినా కొందరు తీరు మార్చుకోవడం లేదని, అలాంటి వారిపట్ల ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని అధికారులు చెబుతున్నారు.

## కేటీఆర్ సూచనతో నేను ఏకీభవిస్తున్నా.. డీలిమిటేషన్ పై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి



దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం తీసుకొస్తానంటున్న డీలిమిటేషన్ అంశం గత కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది. దీనికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టేందుకు పార్టీల మద్దతు కోరుతూ శనివారం తమిళనాడు సీఎం స్టాలిన్ అఖిల పక్ష సమావేశం కూడా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా డీలిమిటేషన్ పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై మాజీ ఎంపీ.. కేవలం జనాభాపై ఆధారపడిన డీలిమిటేషన్ మనకు నష్టం కలిగిస్తుందని, దక్షిణ భారత రాష్ట్రాల ఆందోళనలతో అంగీకరిస్తున్నానని అన్నారు. అలాగే ఆందోళనలు న్యాయమే అయినప్పటికీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా .. దక్షిణ భారతదేశంలోని ఏ రాష్ట్రమూ సీట్లు కోల్పోదని, న్యాయమైన పెంపుదల జరుగుతుందని కూడా భరోసా ఇస్తున్నారని తెలిపారు.

అంతేగాక ఎమ్‌కే స్టాలిన్ నేతృత్వంలోని జేఏసీ దక్షిణ భారతదేశం కోసం పోరాడేందుకు ముందుకు వచ్చినందుకు ప్రశంసించబడుతోందని చెప్పారు. ఇక ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో 4.6 శాతం లోక్‌సభ స్థానాలు , ఉత్తరప్రదేశ్ లో 14.7 శాతం లోక్ సభ స్థానాలు ఉన్నాయని, వీటిలో ఏదైనా పెరుగుదల జరిగితే కొత్త లోక్ సభలో కూడా అదే శాతాన్ని కొనసాగించాలని సూచించారు. కోట్లాది మంది భారతీయులు తమ రాష్ట్రం వెలుపల నివసిస్తున్నారని, అందువల్ల కేవలం జనాభాపై ఆధారపడటం సాధ్యం కాదు కాబట్టి మరో పరిష్కారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఇక ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు రాష్ట్రాలలో ఎమ్మెల్యే సీట్లు కూడా పెరగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సూచనతో తాను కూడా ఏకీభవిన్నానని విజయసాయి రెడ్డి వెల్లడించారు.

## కాంగ్రెస్ సర్కార్ అసమర్థ పాలనతోనే రైతులకు కష్టాలు: హరీష్‌రావు

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన వర్షాలు, వడగండ్ల కారణంగా దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు.

అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. రైతు బంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సాయం చేశారు. వానా కాలం యాసంగి రైతుబంధు రూ. 15 వేలు వెంటనే విడుదల చేయాలి. పంటల బీమా ఉండే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదు. రైతులకు మూడు పంటల బీమా రాలేదు. రుణమాఫీ చేయలేదు ఇచ్చామని.. అబద్ధాలు ఆడుతున్నారు" అని కాంగ్రెస్‌పై హరీష్‌రావు మండిపడ్డారు.

"రేవంత్ రెడ్డి అన్ని అబద్ధాలు ఆడుతున్నారు. ఎండల వల్ల పంటలు ఎండటం లేదు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆర్థిక సాయం చేసి అందుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని హరీష్‌రావు పేర్కొన్నారు.

## డీలిమిటేషన్ అంశంపై కేకే కీలక వ్యాఖ్యలు

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు డీలిమిటేషన్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో పొలిటికల్ యూనిటీ (రాజకీయ ఏకీకరణ) గురించి అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఇప్పటికీ వివాదం కొనసాగుతూనే ఉందని ఆయన పేర్కొన్నారు. చెన్నైలో ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమావేశం గురించి మాట్లాడుతూ, ఈ మీటింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు.

కే. కేశవరావు మాట్లాడుతూ, డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్‌లో సీట్ల పెంపు గురించి కాదని, ప్రతి రాష్ట్రానికి బలమైన ప్రతినిధిత్వం ఉండాలని కోరే ప్రక్రియ అని వివరించారు. ప్రతి జనాభా గణన తర్వాత ఇదే వివాదం మళ్లీ మళ్లీ తెరపైకి వస్తుందని గుర్తు చేశారు. ప్రధానంగా ఫెడరలిజం నశిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "మోడీ %-% అమిత్ షా ఫెడరలిజాన్ని పూర్తిగా మర్చిపోయారు. సెంట్రల్ లిస్ట్‌ను పెద్దది చేశారు, స్టేట్ లిస్ట్‌ను తగ్గించారు. ఫలితంగా, రాష్ట్రాల హక్కులు పోతున్నాయి" అని కేశవరావు వ్యాఖ్యానించారు.

డీలిమిటేషన్ అంశంపై బీజేపీ మౌనంగా ఉంటోందని, ఉత్తరాది రాష్ట్రాల్లో అస్సాం, జమ్ముకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో సీట్ల సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తూనే, దక్షిణాదిలో మాత్రం విస్మరించడం దారుణమని అన్నారు. తెలంగాణకు సీట్ల పెంపుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. "సీట్లు పెంచండి అని అడగడం వల్ల రాష్ట్రాల హక్కులు దక్కుతాయి. కానీ అమిత్ షా తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడడం లేదు. అలాంటి మైండ్‌సెట్‌తో సమస్యల పరిష్కారం కాదు" అని కేశవరావు విమర్శించారు.


కేశవరావు ఇందిరా గాంధీ హయాంలో కూడా ఇలాంటి సమస్యలే ఎదురయ్యాయని గుర్తు చేశారు. అయితే, డీలిమిటేషన్ వ్యవహారంలో ప్రస్తుతం కథానాయకుడు స్టాలిన్ అయినా, హీరో మాత్రం రేవంత్ రెడ్డేనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "హైదరాబాద్‌లో బహిరంగ సభ పెడతామని ప్రకటించడం దక్షిణాది రాష్ట్రాల కోసం కీలక పరిణామం. ఇది రాబోయే రాజకీయ అజెండాను మలుపుతిప్పే అవకాశం ఉంది" అని కేశవరావు అభిప్రాయపడ్డారు.

## బీఆర్ఎస్ అధినాయకుడికి దొంగనోట్లు ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ ఉంది

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలను తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు బీదర్‌లో దొంగనోట్ల ముద్రణ ప్రెస్ ఉందని సంచలన ఆరోపణలు చేశారు. అక్కడ ముద్రించిన నకిలీ నోట్లే ఎన్నికల సమయంలో పంపిణీ చేసినట్లు ఆరోపించారు. తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో తీవ్రంగా అప్పులపాలైందని, ప్రస్తుతం రాష్ట్రంపై రూ.6 లక్షల కోట్లకు పైగా అప్పు ఉందని ప్రభుత్వమే అంగీకరిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూములు అమ్మకుండా ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని, కమీషన్ల వ్యవస్థ మరింత పెరిగి 15 నుంచి 18 శాతానికి చేరిందని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, కానీ ఆ హామీలను అమలు చేయడానికి కనీసం రూ.8 వేల కోట్లకు పైగా నిధులు అవసరమని విమర్శించారు. కాంగ్రెస్ విధానాలను చూస్తే మరికొన్ని నెలల్లో ఉద్యోగులకు జీతాల కోసం కూడా తీవ్ర సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోతే ప్రభుత్వానికి గట్టి ప్రతిస్పందన ఎదురవుతుందని బండి సంజయ్ హెచ్చరించారు. రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం బాగుపడదని, రైతులు నిశ్చయిస్తే ప్రభుత్వాలే మార్చగలరని అన్నారు. నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్‌పీవో వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అవసరమని ఆయన తెలిపారు.

## చిన్న ఉద్యోగం అని చులకన భావనతో చూడొద్దు : హరీశ్‌రావు




: చిన్న ఉద్యోగం అని చులకన భావంతో చూడవద్దు, ఇంటిని వీడి అడుగు బయట పెట్టండి అని మహిళలను ఉద్దేశించి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. నీవు నీ కాళ్ళమీద నిలబడ్డప్పుడు మాత్రమే ప్రశ్నించగల్గుతావ్, బ్రతకగలుగుతావ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో మహిళా జాబ్ మేళాను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి వందలాది మహిళలు తరలివచ్చారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జీవితంలో ఎవరైనా మొదటి అడుగుతోనే ప్రారంభిస్తారు. ఎన్నో విజయగాథలు చూసి, అనుభవంతో చెబుతున్నాను. టాటా, బిర్లా వంటి పెద్ద పెద్ద బిలినీయర్లు చిన్నచిన్న జాబ్‌లతోనే జీవితం ప్రారంభించారు. చిన్న ఉద్యోగమైనా నీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది, ఇది మీకు జీవితంలో మొదటి అడుగు మాత్రమే. ఇందులో నాలుగు వేల ఉద్యోగాలు ఉన్నాయి.. అవి సిద్దిపేట పిల్లలకు రావాలనేది నా ఆలోచన. జాబ్ మేళ ద్వారా జీవితంలో ముందుకు సాగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పింది. గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ వేసినవాటికి సర్టిఫికెట్స్ మాత్రమే ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా, రుణమాఫి, తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఎనుములను నమ్మితే అన్ని ఎగావేతలే అని ప్రజలకు తెల్సిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం లో 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చాం. పేదరికం నుండి వచ్చిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించింది. అడుగు ముందుకు వేయండి మీకు ఎం ఇబ్బంది ఉన్న నేను చూసుకుంటానని హరీశ్‌రావు భరోసానిచ్చారు

# కరెంటు తీగలకు తగిలి గడ్డి దగ్ధం



మోత్కూర్ 23మార్చ్ (క్రాంతి న్యూస్):ముషిపట్ల గ్రామంలో ఆదివారం ఓ ట్రాక్టరుకు మంటలు అంటుకుని గడ్డి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామానికి చెందిన బిల్లా కోమటి ఆనందం అనే రైతు దగ్గర గడ్డి కొనుగోలు చేసిన ఆత్మకూర్ మండలానికి చెందిన సిద్ధారెడ్డి అనే వ్యక్తి, ట్రాక్టర్‌లో తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ముషిపట్ల గ్రామంలో ట్రాక్టర్‌పై ఉన్న గడ్డి కరెంటు తీగలకు తగిలి మంటలు అంటుకున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో గడ్డి పూర్తిగా దగ్ధమయ్యిందని, అయితే ట్రాక్టర్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదని అధికారులు తెలిపారు. స్థానికులు తగిన జాగ్రత్తలు పాటించాలని, గడ్డి తరలింపులో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# బత్తిని రాజు గౌడ్‌కి డాక్టరేట్




మోత్కూర్ 23మార్చ్ ( క్రాంతి న్యూస్)మోత్కూరు మండలం పనకబడ్డ గ్రామానికి చెందిన బత్తిని రాజ గౌడు కు సమాజ సేవలో తన విశేష కృషికి గుర్తింపుగా అంతర్జాతీయ పీస్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. చల్లాద్రి (వైస్ ఛాన్సలర్), డాక్టర్ ఏ. ప్రబోధ్ రాజేంద్రన్ (చీఫ్ డైరెక్టర్ – సౌత్ ఇండియా, యు ఎన్ ఐ పి సి ), డాక్టర్ డి. లక్ష్మీ కాంతం (చైర్మన్ ఎస్ హెచ్ ఆర్ డి ఓ సి ), డాక్టర్. వల్లపొడి వెంకటరత్నం (డైరెక్టర్– ఎన్ ఆర్ ఓ) లు రాజు గౌడ్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు.రాజు గౌడ్ సామాజిక సేవలో చూపిస్తున్న కృషి అభినందనీయమని అతిథులు ప్రశంసించారు. పేదలకు సహాయం, విద్యార్థులకు చేయూత, వృద్ధులకు ఆసరా వంటి బత్తిని రాజు గౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం విశ్వవిద్యాలయం ఈ గౌరవాన్ని ప్రకటించిందని, రాజు గౌడ్ ఫోన్ ద్వారా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా డా. బత్తిని రాజు గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ, అవార్డులు అభినందనకు కాదు, బాధ్యతను మరింత పెంచే సాధనాలు. ఈ గౌరవాన్ని అందించిన విశ్వవిద్యాలయ ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు. నన్ను నమ్మి తోడుగా ఉన్న అందరికీ కృతజ్ఞతలు. నా లక్ష్యం మానవ సేవే. మానవ సేవయే మాధవ సేవ, అని పేర్కొన్నారు. ఈ విశిష్ట పురస్కారం అందుకోవడంపై ఆయన శ్రేయోభిలాషులు, కుటుంబసభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.




ఎన్నో ఆటుపోట్లు అధిగమిస్తూ
ప్రతి అంశం లో ముందు చూపుతో ఆలోచించి
మమ్ములను ముందుకు నడిపే నా స్నేహితుడు
నా అన్న సందేపల్లి శ్రవణ్ కుమార్ గారికి

జన్మదిన శుభాకాంక్షలు

-తమ్ముడు సింహాద్రి


# భగత్ సింగ్ 94వ వర్ధంతి

## సందర్భంగా ఘన నివాళులు



మోత్కూరు 23మార్చ్ (క్రాంతి న్యూస్ )భారత స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా మోత్కూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి గారు పాల్గొని, భారత స్వాతంత్ర సమరంలో అగ్రశ్రేణి విప్లవ యోధులుగా భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అవగాహన చేసుకుని, భారత స్వాతంత్ర్య పోరాటాన్ని నూతన దిశగా మలిపిన మహా మేధావులను దేశం కోల్పోయింది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బొమ్మగాని జయరాములు, రాచకొండ రాములమ్మ, పట్టణ నాయకులు పి.సత్యనారాయణ, మెతుకు అంజయ్య, లోడ యాదమ్మ, గుండు లక్ష్మి, వేముల బిక్షం, నిమ్మల యాదయ్య, బీసీ జిల్లా నాయకులు బుర్ర శీను తదితరులు పాల్గొన్నారు.

# జుడియో షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



భద్రాద్రి కొత్తగూడెం, 23 మార్చి (క్రాంతి న్యూస్) : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో షోరూమ్ ను ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎం.పీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీ.సీ.సీ.బీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఉకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి, బానోత్ విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తుల సంక్షేమానికి

## రూ. 25,000 కోట్లు కేటాయించాలి

-బొలగాని జయరాములు




మోత్కూర్ 23మార్చ్ (క్రాంతి న్యూస్ )తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో చేతివృత్తుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శిస్తూ, కనీసం రూ. 25,000 కోట్లు కేటాయించాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు డిమాండ్ చేశారు.ఆదివారం మోత్కూర్ గెస్ట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 25 లక్షల మంది చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని, కానీ ప్రభుత్వం కేవలం రూ. 1,018 కోట్లు మాత్రమే కేటాయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద పెట్టుబడిదారులు రంగప్రవేశంతో వృత్తిదారులు కార్మికులుగా మారిపోతున్నారని, లిక్కర్ ప్రభావంతో కల్లుగీత వృత్తి దెబ్బతింటోందని, యాంత్రీకరణతో రజక, క్షౌర వృత్తుల ఆదాయం తగ్గుతోందని అన్నారు.చేతివృత్తుల అభివృద్ధి, ఉపాధి భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని, బడ్జెట్‌లో కనీసం రూ. 25,000 కోట్లు కేటాయించాలని సమావేశంలో నేతలు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గుండు వెంకట నర్సు, మద్దెపురం రాజు, వడ్డెబోయిన వెంకటేష్, వేముల బిక్షం, పోతరబోయిన సత్యనారాయణ, బత్తిని బిక్షం, రాచకొండ రాములమ్మ, గుండు లక్ష్మి, మెతుకు అంజయ్య, కుర్మేటీ యాదయ్య తదితరులు.

## ఖమ్మం ప్రసూన ఆర్థోపెడిక్ ప్రైవేట్ ఆసుపత్రి నందు

# అదుపు తప్పిన లిఫ్ట్

ఖమ్మం, 23 మార్చి (క్రాంతి న్యూస్):ఖమ్మం పట్టణం లో వైరా రోడ్ నందు గల ప్రసూన ప్రైవేట్ ఆసుపత్రి నందు అపరేషన్ చేసిన సట్టు సరోజని (62)అనే రోగిని అపరేషన్ థియేటర్ నుండి ఐ.సి.యూ కు లిఫ్ట్ ద్వారా తరలించే సమయం లో లిఫ్ట్ అదుపు తప్పి స్ట్రెచర్ పైనే ప్రాణాలు విడిచిన మహిళ అనే విషయం పై ప్రాథమిక విచారణ నిమిత్తం డిప్యూటీ డి.ఎం.ఎచ్ ఓ డాక్టర్ సైదులును ఆదేశించాగా, వెంటనే డాక్టర్ సైదులు తమ సిబ్బంది తో ఆసుపత్రి కి చేరుకొని విచారణ చేపట్టి ఆసుపత్రి డాక్టర్ ను అడిగి తెలుసుకొని సాంకేతిక లోపంతో లిఫ్ట్ అదుపు తప్పి ప్రమాదానికి గురి అయినట్లు గుర్తించి, అట్టి విషయం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి నివేదించారు. అనంతరం ఆసుపత్రి కి లిఫ్ట్ యొక్క స్థితిగతులు, కంపెనీ వివరాలు, ఎన్ని సంవత్సరాలనుండి వాడుతున్నారు ఇంతకుముందు ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను పూర్తి నివేదిక సమర్పించాలని ఆసుపత్రి కి నోటీసు పంపించారు. పూర్తి నివేదిక వచ్చిన తదుపరి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం అయితే చట్ట ప్రకారం చర్యలుంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.






# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే గెలిపించండి

## ప్రలోభాలకు గురిచేసే వారికి బుద్ధి చెప్పండి

-ఎండీ జాహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి




మోత్కూర్ 23మార్చ్( క్రాంతి న్యూస్ ) ప్రజల మధ్యన ఉంటూ, నిరంతరం ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా చైతన్య కళ యాత్ర మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ కూడలిలో కురిమేటి యాదయ్య అధ్యక్షతన సభ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ గారు మాట్లాడుతూ.ప్రస్తుత రాజకీయాలు డబ్బుల మాయమై ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ, స్వార్ధ ప్రయోజనాలకోసం ఎన్నికలప్పుడు అలవికాని హామీలు ఇచ్చి, గెలిచిన తరువాత హామీలు అమలు చేయడంలో విఫలం అవుతున్నారని విమర్శించ్చారు. ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వెయ్యాలని కోరారు. ప్రలోభాలకు గురిచేవారికి బుద్ధి చెప్పి, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల కోసం పనిచేసే వారిని గెలిపించాలని కోరారులి.

లిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనం శాంతి కూమార్, dyfi జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు అవారు గోవర్ధన్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,రజక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, మెతుకు సాయిలు, కురిమే టి సోమయ్య, బండి రవి, కురిమేటి సాంబయ్య, రాచకొండ నర్సయ్య వితదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్

# పుట్టినరోజువేడుకలు నిర్వహించిన పైళ్ళ






మోత్కూర్ 23మార్చ్( క్రాంతి న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి ప్రీతమ్ జన్మదిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నందు కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకను నిర్వహించిన డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అనంతరం ఆయనతో పాటు ప్రీతమ్ నివాసానికి వెళ్లిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య,బుషిపాక రమేష్ గార్లతో పలువురు నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు తండా సత్తయ్య, చేతరాసి వీరస్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ,మార్కెట్ డైరెక్టర్ సమీరుద్దీన్,మండల ఉపాధ్యక్షుడు పమునుగుళ్ల రవి, మండల కాంగ్రెస్ కార్యదర్శులు కప్పె వెంకన్న , బత్తిని శేఖర్,టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,పురుగుల నర్సింహ, గడ్డం లక్ష్మయ్య,ఎండి ఆయాజ్,మాజీ యూత్ అధ్యక్షుడు మెంట నగేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్,మండల కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఆకుల రవి,మైనార్టీ అధ్యక్షుడు ఎండి బాబర్, అన్నెపు నర్సింహ,గణగాని నగేష్,ఎండి జానీ,అన్నెపు సతీష్,దాసరి ప్రవీణ్, గోపాల్దాస్ భిక్షం,కొక్కుల సత్యనారాయణ,మునిర్, సామల ప్రకాశ్ రెడ్డి, అమీర్,కూర్మిళ్ల రాములు,అబ్బాస్,నల్ల రామ నర్సయ్య, తొంట నరేష్,ఊర సోమయ్య,నిమ్మల రమేష్, గణపాక నవీన్, సలీం,బుర్ర కిషోర్,దేశపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో అన్న క్యాంటీన్‌లకు భారీ విరాళం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200 వరకు అన్న క్యాంటీన్లను నడిపిస్తున్నారు. రూ.5కే భోజనాన్ని అందిస్తున్నారు.. ప్రతి రోజూ వేలాదిమంది ఆకలి తీరుస్తోంది. అంతేకాదు రాబోయే రోజుల్లో మరికొన్ని అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని నిర్ణయించింది. అయితే అన్న క్యాంటీన్లకు పలువురు దాతలు కూడా తమవంతుగా తోడ్పాటును అందిస్తున్నారు.. తమకు తోచిన విధంగా విరాళాలు అందిస్తున్నారు. అలాగే ఎవరిదైనా పుట్టినరోజు, ఇతర శుభకార్యాల సందర్భంగా అన్న క్యాంటీన్‌లలో భోజనాలు అందించడం, విరాళాలు కూడా అందించొచ్చని ప్రభుత్వం తెలిపింది. అందుకే పలువురు ముందుకొచ్చి తమకు తోచిన విధంగా అన్న క్యాంటీన్ల కోసం తమవంతు సాయం అందిస్తున్నారు.

తాజాగా ఏపీలో అన్న క్యాంటీన్లకు మరొకరు భారీగా విరాళాలను అందజేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలియజేశారు. 'ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఫౌండర్, ఛైర్మన్ నార్నే రంగారావు గారి జ్ఞాపకార్థం.. ఆయన సతీమణి డాక్టర్ శాంతారావు నార్నే 'అన్న క్యాంటీన్'కు రూ.1,00,01,016 విరాళంగా అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 'అన్న క్యాంటీన్' తిరిగి ప్రారంభించిన సమయంలో శ్రీమతి నారా భువనేశ్వరి గారు రూ. 1 కోటి విరాళంగా ఇచ్చి తనకు స్ఫూర్తి నింపారని డాక్టర్ శాంతారావు గారు అన్నారు. అనారోగ్యం కారణంగా చనిపోవడానికి ఒకరోజు ముందు రూ. 1 కోటి విరాళం అందించే విషయాన్ని నార్నే రంగారావు గారు.. డాక్టర్ శాంతారావు గారికి గుర్తుచేశారు' ముఖ్యమంత్రి తెలిపారు.

'రంగారావు మరణానంతరం తన కుమార్తె, నార్నె ఎస్టేట్స్ డైరెక్టర్ అడుసుమిల్లి దీప, వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేష్ కుమార్‌తో కలిసి వచ్చి శాంతారావు గారు ఈ విరాళాన్ని సీఈవో నార్నె గోకుల్ తోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. పేదలకు రూ. 5 లకే అన్నం పెట్టాలనే ఆలోచనకు.. ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుంది. ఎంతో నిజాయితీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు గారు కాలం చేయడానికి ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ.. అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు నా ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు. మొత్తం మీద అన్న క్యాంటీన్లకు పలువురు దాతలు అండగా నిలిచారు.. వారు తమకు తోచిన విధంగా విరాళాలను అందజేస్తున్నారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ సిఫార్సు లేఖలు..

# అమ్మో.. ఒక్కోరోజులో అన్ని లెటర్లా

**-తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలు**

**-తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు**

**-తొలిరోజు భారీగా సిఫార్సు లేఖలు వచ్చాయి**





తిరుమల శ్రీవారి వీఐపీ దర్శనానికి సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి లేఖల్ని టీటీడీ స్వీకరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. నేటి (మార్చి 24) నుంచి దర్శనాలకు అనుమతిస్తుండగా.. ముందు రోజే (మార్చి 23న) లేఖల్ని అందజేశారు. అయితే తొలిరోజు భారీగా సిఫార్స్ లేఖలు వచ్చాయి.. ఏకంగా 90 లేఖలను భక్తులు తీసుకొచ్చి అదనపు ఈవో కార్యాలయంలో వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం నమోదు చేసుకోవడం విశేషం. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై ప్రతి సోమ, మంగళవారాల్లో ఒక లేఖపై ఆరుగురికి మించకుండా వీఐపీ బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. అలాగే బుధ, గురువారాల్లో రూ.300 దర్శన టికెట్లు జారీ చేస్తారు.

'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం సోమవారం అనగా మార్చి 24వ తారీఖు నుండి అమలులోకి రానుంది. ఇందులో భాగంగా ఆదివారం నాడు సిఫార్సు లేఖలు స్వీకరించడం జరుగుతుంది. అయితే ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈనెల 30వ తారీఖున శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తారీఖున మంగళవారం నాడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనున్న నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబడ్డాయి. ఈ కారణంగా మార్చి 25వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనం కొరకు మార్చి 24వ తారీఖున ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని భక్తుల స్పష్టత కొరకు మరోసారి తెలియజేయడమైనది' అంది టీటీడీ.

'అదేవిధంగా ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయని కూడా టీటీడీ గతంలోనే స్పష్టం చేసింది. అయితే మార్చి 30వ తారీఖున ఆదివారంనాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంగా మార్చి 29వ తారీఖున శనివారం నాడు ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని మరోసారి స్పష్టం చేస్తున్నాం. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని సహకరించవలసిందిగా కోరడమైనది' అంటూ టీటీడీ ఒక ప్రకటన విడుదల చేసింది.

మరోవైపు ఇవాళ టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహిస్తున్నారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో సభ్యులు సమావేశం అవుతారు. టీటీడీ 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. 2024-2025లో రూ. 5,141.74 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా.. ఈ ఏడాదికి దాదాపు రూ.5,400 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. అలాగే 30కిపైగా ఎజెండాలోని అంశాలపై చర్చించి ఆమోదించనున్నారు. గత పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్ష కూడా చేస్తారు. టీటీడీ ముడిసరుకుల కొనుగోళ్లు, ఇంజనీరింగ్ పనులకు నిధుల కేటాయింపులపై తీర్మానం చేయెనుంది.

వేసవి సెలవులు కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది.. అందుకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపైనా బోర్డ్ చర్చించనుంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి సూచన మేరకు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం నూతన ట్రస్టు ఏర్పాటుపై కూడా పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 'ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ డిపాజిట్లను జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిపుణుల కమిటీ సిఫారసులు.. అలిపిరిలో కొండలను అనుకుని ప్రైవేటు నిర్మాణాలు లేకుండా టెంపుల్ కారిడార్‌గా చేసే అంశం'పై పాలకమండలి చర్చించనుంది.

# ఏపీలో పింఛన్‌లు తీసుకునేవారికి శుభవార్త

**వారందరికి ప్రతి నెలా బ్యాంక్ అకౌంట్‌లో జమ**

**ఇబ్బంది లేకుండా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్ తీసుకునేవారికి ఇబ్బంది లేకుండా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల కోటాలో పింఛన్లు తీసుకుంటున్న విద్యార్థులకు తీపికబురు చెప్పింది. ఇకపై వారికి పింఛన్ డబ్బులు నేరుగా వారి బ్యాంకు అకౌంట్‌లోకి (డీబీటీ) సొమ్ము జమ చేయనుంది. ఇవాళ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో నిర్ణయంత తీసుకుంటారు. ఈ కొత్త విధానం నివాస ప్రాంతానికి దూరంగా హాస్టల్స్, గురుకులాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు అమలు చేస్తారు. ప్రతినెలా పింఛను డబ్బు తీసుకునేందుకు ఈ విద్యార్థులు తమ సొంత ఊరికి రావాల్సి వస్తోంది. ఇదంతా వ్యయప్రయాసకు సంబంధించింది కాబట్టి.. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వారి బ్యాంక్ అకౌంట్‌లలోనే పింఛన్ డబ్బులు జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్, గురుకులాల్లో చదువుకుంటూ పింఛను తీసుకుంటున్న 10 వేల మంది విద్యార్థులకు ఊరట ఇచ్చే అంశం.

మరోవైపు 60 ఏళ్లు నిండిన వృద్ధులకు గుర్తింపుగా ఉండే సీనియర్ సిటిజన్ కార్డుకు సంబంధించి కూడా మరో నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందేందుకు ఈ కార్డును జారీ చేస్తుండగా.. దీనిని ఇకపై రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్‌గా అందించనుంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ డిజిటల్ కార్డు అందించేలా కొత్తగా సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. రాబోయే రోజుల్లో మీసేవ, ఇంటర్‌నెట్ కేంద్రాలతో పాటుగా టెక్నాలజీపై అవగాహన ఉన్నవారు మొబైల్ ఫోన్‌లోనూ ఈ కార్డుల్ని పొందేలా అవకాశం దక్కనుంది.

ఇవాళ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగే సీనియర్ సిటిజన్ కౌన్సిల్, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజెబులిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. అలాగే రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే వృద్ధాశ్రమాలపై కూడా కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ఏడాది అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, ఏలూరు జిల్లాల్లో కొత్తగా వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అలాగే వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రభుత్వ ఆర్థిక సాయంతో నడిచే ఆసుపత్రుల్లోనూ మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేక బెడ్ల ఏర్పాటుపై కూడా నేటి సమావేశంలో చర్చిస్తారు.

మరోవైపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏప్రిల్ ఒకటో తేదీన బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆ రోజు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటనను అధికారులు ఖరారు చేశారు. ఏప్రిల్ 1న చినగంజాం మండలం పెదగంజాం పరిధిలో ఉన్న గొల్లపల్లిలో నిర్వహించే పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రతి నెలా నిర్వహించినట్లుగానే ముందుగా ఇద్దరు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి.. పింఛన్లు అందజేస్తారు, వారితో ముచ్చటిస్తారు. అనంతరం అదే ఊరిలో నిర్వహించే ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ కేడర్‌తో సమావేశం అవుతారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతోనూ సమావేశమై జిల్లా అభివృద్ధిపై సమీక్ష చేస్తారని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి తెలిపారు.



# ఏపీకి మరో కొత్త ఎయిర్‌పోర్ట్ వస్తోంది..

## అక్కడే ఫిక్స్, తేల్చి చెప్పిన టీడీపీ మహిళా ఎమ్మెల్యే

**-ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టులపై ఆసక్తికర చర్చ**

**-కొత్తగా మరో 7 ఎయిర్‌పోర్టుల కోసం యత్నం**

**-అయితే తాజాగా మరో కొత్త ఎయిర్‌పోర్ట్ తెరపైకి**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరికొన్ని కొత్త విమానాశ్రయాల ఏర్పాటు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే 7 ఎయిర్‌పోర్టులు అందుబాటులో ఉండగా.. వాటి సంఖ్యను ఏకంగా 14కు పెంచే పనిలో ఉంది. ఈ మేరకు కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటు కోసం కేంద్రానికి ప్రతిపాదనల్ని పంపించగా.. కేంద్రం కూడా సానుకూలంగా ఉంది. అయితే రెండు రోజుల క్రితం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళంలో కొత్త ఎయిర్‌పోర్ట్‌పై ట్వీట్ చేశారు.. గేమ్ ఛేంజర్ కాబోతోంది అన్నారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో మరో కొత్త ఎయిర్‌పోర్ట్‌పై టీడీపీ ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

పలాస అభివృద్ధి కోసం అందరి మద్దతు అవసరం అన్నారు ఎమ్మెల్యే గౌతు శిరీష. స్థానిక టీడీపీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పలాస మరింతగా ముందుకు సాగాలంటే.. కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పలాస నియోజకవర్గంలో కార్గో ఎయిర్ పోర్టు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పలాసతో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా వలసలు వెళ్లిపోతున్నారని.. అదే ఇక్కడే కొత్తగా ఎయిర్ పోర్టు ఉంటే ఉద్యోగావకాశాలు పెరుగుతాయని.. భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగంగా ఉంటుందన్నారు. తమ నియోజకవర్గాల్లో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు.

కానీ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పలాస అభివృద్ధిని కాక్షించే వ్యక్తిగా.. ఇక్కడే ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు గౌతు శిరీష. ఈ ఎయిర్‌పోర్టు విషయమై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. పలాస నియోజకవర్గంలో అభివృద్ధి చేద్దామంటే కొందరు విష ప్రచారం చేస్తున్నారని.. అలా చేసిన నాయకులు గత ప్రభుత్వ హయాంలో కొండలు దోచుకున్నా ఎందుకు ప్రశ్నించలేదు అన్నారు. ప్రతి పంచాయతీలో వచ్చే విద్యాసంవత్సరంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఎమ్మెల్యే శిరీష వజ్రపుకొత్తూరు, పలాస మండలాల ఎంఈవోలు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్లతో సమావేశం నిర్వహించారు.

ఇదిలా ఉంటే శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు. 'శ్రీకాకుళం ఎంపీగా, పౌర విమానయాన శాఖ మంత్రిగా శ్రీకాకుళం విమానాశ్రయం కల సాకారమవుతున్నందుకు గర్విస్తున్నాను. రాష్ట్రంలో మరియు కేంద్రంలోని సమర్థవంతమైన నాయకత్వంతో సవాళ్లను అధిగమించి, మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తున్నాం. ఇక్కడ ఆర్థిక వ్యవస్థ బలపరచడంతో పాటు ప్రజలకు కనెక్టివిటీని మెరుగుపరచడంలో ఈ విమానాశ్రయం గేమ్ - ఛేంజర్‌గా మారుతుంది' అన్నారు. ఉత్తరాంధ్ర విషయానికి వస్తే ప్రస్తుతం విశాఖపట్నంలో ఎయిర్‌పోర్టు ఉంది.. భోగాపురంలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ఎయిర్‌పోర్టు నిర్మాణం జరుగుతోంది.. ఒకటి, రెండేళ్లలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అలాగే శ్రీకాకుళంలో ఎయిర్‌పోర్ట్ అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

మన క్రాంతి
KR TV
సోమవారం 24 మార్చి 2025

## ఘనంగా మనీ నాగమణి పుట్టినరోజు వేడుకలు



కుత్బుల్లాపూర్ 23 మార్చి (కాంతిన్యూస్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ 132 డివిజన్ పరిధిలోని వెంకన్న హిల్స్ కాలనీ వాసురాలు అయినటువంటి మనీ నాగమణి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య అదేవిధంగా స్కూల్ పిల్లలకు ప్యాడ్స్ పెన్స్ పెన్సిల్ ఫ్రూట్స్, ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమము లో మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని కుటుంబ సభ్యులు తెలియజేశారు అదేవిధంగా శాలువాలతో సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొని ఆశీర్వదించిన శివ రుద్రప్ప గాదిగే, మణి వరప్రసాద్ రెడ్డి, మణి నాగమణి రెడ్డి, దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిషేక్ వర్ధన్ రెడ్డి, సాయి మనోజ్ రెడ్డి, ప్రణదీప్ రెడ్డి చక్రవర్ధన్ రెడ్డి, సూచనలతో వీర మహేశ్వర్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## జనంతో కిక్కిరిసిన కొమ్మల జాతర



గీసుకొండ, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి జాతర ఆదివారం రోజున సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోవడం జరిగింది. స్వామివారికి మేకపోతులు, గొర్రెలు, కోళ్ళు బలిచ్చి వారి యొక్క మొక్కలను సమర్పించుకున్నారు.ఈ రోజున భక్తులు దాదాపు ఒక లక్ష మంది స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని ఈవో అద్దంకి దయాకర్ తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు మరియు స్థానిక కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): వర్షాకాలంలోపు ఏదులాపురం మునిసిపాలిటీలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.గుర్రాలపాడులో 2 కోట్ల 85 లక్షలతో గుర్రాలపాడు నుండి కొత్త నారాయణపురం వరకు బీ.టీ. రోడ్డు నిర్మాణం, వెంకటగిరిలో 2 కోట్ల 4 లక్షలతో వెంకటగిరి ఎస్సీ, బీ.సీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ళ జెడ్పీ రోడ్డు వరకు బిటి రోడ్డు, గుదిమళ్ళలో కోటి 95 లక్షలతో గుదిమల్ల నుండి తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఏదులాపురం ప్రాంతంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వచ్చే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అనంతరం మంత్రివర్యులు గుదిమల్లలోని తిరుపతమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, కాంట్రాక్టర్ కర్లపూడి శ్రీను, ప్రజాప్రతినిధులు, ఆర్అండ్‌బి ఎస్.ఇ హేమలత, ఆర్డీ.ఓ నరసింహారావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు




సంగెం, 23 మార్చి (టీజీ 24): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఉగాది రోజున సూర్యపేటలోని మట్టపల్లి ఆలయం వద్ద సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారని, ఈ పథకము ద్వారా రెండు కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు సన్న బియ్యం అందుతుందని, ఈ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమని, సన్న బియ్యం అందించనున్న సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, తెలంగాణ పేద ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి ఆధ్వర్యంలో విజయోత్సవాలు



హనుమకొండ, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సాయిపేట గ్రామంలో సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది.గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి, బొడ్డు శాంతి సాగర్ మాదిగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు అట్టడుగు వర్గాలవారికి చేరుతలేవు అనే ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30సంవత్సరాలుగా మొక్కవోని పట్టుదలతో నడిపి వర్గీకరణను సాధించి మాదిగల మన్ననలను పొందడం జరిగింది.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ,మండల ఉప అధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ,ఎం.ఎస్.పి మండల ఉపాధ్యక్షులు గంగారపు చేరాలు మాదిగ, ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి నాయకులు సింగరపు పోచయ్య, సింగరపు ప్రసాద్, సోంపెల్లి సూరిబాబు, సోంపెల్లి సురిబాబు,సోంపేల్లి సుకెందర్,సింగరపు జనార్దన్,సోంపెల్లి రమేష్, సోంపెల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగు రైతుకు ఉగాది పురస్కారం



ఇనుగుర్తి, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన సేంద్రియ వ్యవసాయ సాగు రైతు పెండం వెంకన్న పటేల్ కు ఆహారంతో ఆరోగ్యం అనే నినాదంతో గో ఆదాయత వ్యవసాయం చేస్తూ ప్రోత్సహిస్తున్నందుకు గాను జయశంకర్ భూపాలపల్లి వ్యవసాయ సంక్షేమ సంఘం ఉగాది పురస్కారం 2025 అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు చేతుల మీదుగా రైతు వెంకన్నకు ఉగాది 2025 పురస్కారం అందజేసి, సేంద్రియ వ్యవసాయసాగు విధానాన్ని పాటిస్తున్నందుకు అభినందించారు.

## 1 లక్షల వ్యయంతో జిహెచ్ఎంసి పార్క్ లో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం




కుత్బుల్లాపూర్, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ పరిధి రుక్మిణి ఎస్టేట్స్ లో 11 లక్షల రూపాల వ్యయంతో నూతనంగా రుక్మిణి ఎస్టేట్స్ జిహెచ్ఎంసి పార్క్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన 132 బీజేపీ జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి, ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, కాలనీ అధ్యక్షులు శేఖర్,ప్రభాకర్ రెడ్డి, సిద్ధిరాములు, 132 జెడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, నాగరాజు, నందు గౌడ్, నర్సింలు, ప్రేమనందం, ప్రదీప్,శివ కుమార్, రాజేశ్వర్, అశోక్ కుమార్, రాజా బాబు,మోహన్ కృష్ణ,నవీన్,శ్రీనివాస్,శంకర్ రెడ్డి,మేగం రెడ్డి, రమేష్, స్వామి, శ్రీనివాసులు, రాజేందర్, వీరబాబు, నరేష్, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, బాబీ నీలా, దేవిక, పాపయ్య, అమర్, ఈశ్వర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేకుండా జోరుగా చెరువు మట్టి తరలింపు

-ఇటుక బట్టీలకు సాగుతున్న వ్యాపారం
-రోడ్లు ధ్వంసం.. పొంచిఉన్న ప్రమాదం
-పట్టించుకోని సంబంధిత అధికారులు





నర్సింహులపేట, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): నర్సింహులపేట మండల వ్యాప్తంగా మట్టి మాఫియా బరి తెగిస్తోంది. మండలంలోని నర్సింహులపేట కుంట, పెద్దనాగారం ముత్యాలమ్మ చెరువులలో అక్రమంగా తరలింపు సాగిపోతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. పెద్దనాగరం ఇటుక బట్టులకు శివారు ప్రాంతాల్లో అర్ధరాత్రి పూట మట్టి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వాడికి లక్షల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగం నడుస్తున్నా ఈ మట్టి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, ఇరిగేషన్ శాఖకు, పోలీస్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి. ఇదే అదనుగా అక్రమార్కులు కోట్ల రూపాయల విలువచేసే మట్టిని ఖాళీ చేస్తున్నారు. దీంతో దందా నడిపిస్తున్నదెవరు ..? అడ్డుకట్ట వేసే శాఖ ఎవరిది ..? ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా పట్టించుకునే నాథుడే లేడా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

### అధికారుల కనుసైగల్లో అక్రమ మట్టి

మట్టిని యథేచ్ఛగా కొద్దిమంది అధికారుల కనుసైగల్లో అక్రమ మట్టి రవాణాకు ఆజ్యం పోస్తుంది. దీనితో కాలువలో పోయిన రైతుల.. అక్రమ రవాణా పై ఒక శాఖ పేరు చెప్తే మరో శాఖ పేరుతో తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి తప్ప ఎవరు కూడా అడ్డుకట్ట వేసిన దాఖలాలు కనిపించడం లేవంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. భవిష్యత్ తరానికి అత్యవసరం ఏర్పడితే ఈ మట్టి కనుచూపుమేరా కూడా కనబడకుండా పోతుంది అంటున్నారు రైతులు. మా గ్రామాలకు ఉపయోగపడితే తప్ప ఇతరులకు ఎందుకు అనుమతులు ఇస్తున్నారు అంటూ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### చర్యలు చేపట్టే శాఖ ఏది...?

అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణా పై చర్యలు చేపట్టే శాఖ ఏదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వరద కాలువకు సంబంధించిన ఇరిగేషన్ శాఖ అధికార యంత్రాంగం అనుమతులు ఇస్తున్నప్పటికీ ఒకవైపు పలుమార్లు పోలీస్ శాఖ పలుమార్లు రెవెన్యూ శాఖ టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. కానీ కొన్ని సమయాల్లో మాత్రం ఈ మూడు శాఖలకు సంబంధించిన అధికార యంత్రం నిమ్మకుండి పోవడానికి కారణం ఏంటిదో తెలియడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో ఇసుకను కూడా తర లిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని చెరువును పరిరక్షించాలని కోరుతున్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ బి,ఎస్,ఆర్,విల్లాస్ లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమ్యసలు పై వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరించగా హన్మంత్ రెడ్డి కమీషనర్ తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్, డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగ రావు,బి.ఎస్.ఆర్,స్ శ్రీహరి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేణు గోపాల్, జనరల్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, రాజ్ కుమార్,సురేష్ కుమార్,రామ రావు,అవినాష్ రెడ్డి, కమిటీ సభ్యులు కాలనీవాసులు

# దేవాదుల వరద కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు నీరందించాలి

## - సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి




జాఫర్ఘడ్ మర్చి 23 (క్రాంతిన్యూస్ ): జాఫర్ఘడ్ మండలం ముక్తం తండా నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కమిటి ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రకి పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పాదయాత్ర ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గనికి లక్ష ఎకరాలకు సాగునీటిని ఇస్తాం చివరి ఆయాకట్ట వరకు సాగునీటిని అందిస్తామని రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు వరద కలవాలని మరిచారన్నారు కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటదని అనుకుంటే మెట్ట ప్రాంతమైనా జనగామ జిల్లాకు మొండి చేయి చుపడం తప్పా పరిష్కరించబడింది లేదన్నారు దేవాదుల వరద కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు నిరందించడంలో విఫలమైందని ఆరోపించారు.మండలంలోని ఉప్పుగల్ రిజర్వాయర్ సామర్థ్యం 0.39 టీంసీలు దాని ద్వారా 7500ఎకరాలకు సాగునీరు అందించొచ్చు కానీ అంది%శీ%చడంలో గోరంగా విఫలమైనయని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి చెరువులు కుంటలు మొత్తానికి ఎండి పోయాయి కనీసం వేసినా పంట చేతికి అందకుండా ఎండిపోయినాయి ఎండిన పంటలకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్థానికఎమ్మెల్యే ప్రభుత్వం తో మాట్లాడి ఉప్పుగల్ నుండి పాలకుర్తి కి పోయే వరద కాలువ నిర్మాణ పనులు సత్వర్వమే నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీటి ని సకాలంలో అందించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయపడాతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్నా పాదయాత్ర కు జిల్లా నాయకులు అది సాయన్నా,ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్యలు, ప్రాంభించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి మహమ్మద్ యాకుబ్ పాషా పెండ్యాల సమ్మయ్య, బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు మండల గట్టు మల్లు,కురాపటి చంద్రమౌళి, అన్నెపు అజయ్,మంద బుచ్చయ్య,కుక్కల శోభా, జువారి. భద్రమ్మ,అరుణ,డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కలకోట ప్రభాకర్,యువజన సంఘం నాయకులు ఏ విష్ణు గడ్డి పెద్దరాజు, ఎర్రం సతీష్,మోడెం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## దిశాపాట్రెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుర్గాభవాని వృద్ధాశమ్రంలో అన్నదానం



ఖమ్మం, 23 మార్చి (క్రాంతిన్యూస్ ): దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ బి.రాజు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు పమ్మి అనిత ఆధ్వర్యంలో స్థానిక దుర్గాభవాని వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి తదుపరి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫణి కుమారి, సుష్మశాలిని, ధనలక్ష్మి, విజయ, బిందు, సుజాత, ఉమా టీం సభ్యులు పాల్గొన్నారు.

# వేసవిలో 30 రోజుల పాటు మఖానా తింటే ఏమవుతుందో తెలుసా?

హెల్త్ న్యూస్,23 మార్చి (క్రాంతిన్యూస్ ): మార్చి నుంచే వేసవి కాలం ప్రారంభమైంది. ఈ సారి తీవ్రమైన ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. రోజు రోజుకు ఎండలు దంచికొడుతున్నాయి. వేసవిలో శరీరాన్ని ఎనర్జీగా, చల్లగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో శరీరం నీటిని ఎక్కువ కోల్పోతుంటుంది. దీంతో, చాలా మంది వేసవిలో జ్యూసులు తాగుతుంటారు. కొందరు పుచ్చకాయ, కర్బూజ కాయల్ని తింటుంటారు. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.



అయితే, శరీరాన్ని చల్లబరిచే కొన్ని గింజలు కూడా ఉన్నాయి. మఖానా వాటిలో ఒకటి. మఖానా శరీరాన్ని చల్లబర్చడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. మఖానాలో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది సులభంగా జీర్ణమవుతుంది. ఇది వేసవిలో శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి పనిచేస్తుంది. ఇది వేసవిలో కోల్పోయిన శక్తిని తక్షణమే అందించడంలో సాయపడుతుంది. వేసవిలో ముప్పై రోజుల పాటు మఖానా తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**మఖానాలో పోషకాలు మెండు:**

మఖానాను ఫాక్స్ నట్స్ లేదా లోటస్ సీడ్స్ అని పిలుస్తారు. ఇది ఒక పోషకమైన, తక్కువ కేలరీల చిరుతిండి. బరువు తగ్గడానికి ఇది బెస్ట్ ఆప్షన్. మఖానాలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ ఫైబర్, ప్రోటీన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందుకే దీన్ని సూపర్ ఫుడ్ అంటారు. దీన్ని స్నాక్ తినడం వల్ల బరువు నియంత్రణలో ఉండి శరీరం చల్లగా ఉంటుంది.

### మఖానా ప్రభావం ఏంటి?

మఖానా స్వభావం - పూల్ మఖానా స్వభావం చల్లదనం. ఈ కారణంగానే ప్రజలు వేసవిలో మఖానాకు ప్రాధాన్యత ఇస్తారు. ఇది శరీరాన్ని లోపలి నుంచి చల్లగా ఉంచుతుంది.

తక్కువ కేలరీలు - 100 గ్రాముల మఖానాలో దాదాపు 350 కేలరీలు ఉంటాయి. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి ఇది మంచి ఎంపిక.

అధిక ఫైబర్ - మఖానాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సాయపడుతుంది. మఖానా తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీనివల్ల అదనపు కేలరీల తీసుకోవడం తగ్గుతుంది.

ప్రోటీన్ అధికంగా ఉంటుంది - మఖానాలో మంచి మొత్తంలో ప్రోటీన్ కూడా ఉంటుంది. ఇది కండరాలను నిర్మించడంలో, జీవక్రియను పెంచడంలో సాయపడుతుంది.

గ్లూటెన్-రహిత, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ - మఖానా గ్లూటెన్-రహిత, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

### నియంత్రణలో రక్తపోటు

రక్తపోటు ఎక్కువగా ఉన్నవారు రోజూ మఖానా తినవచ్చు. ఇందులో సోడియం తక్కువగా, పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఈ రెండూ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటుతో బాధపడేవారు మఖానా క్రమం తప్పకుండా తినాలి. మఖానా తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

### మలబద్ధకం నుంచి ఉపశమనం

మఖానాలో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది గ్యాస్, అజీర్ణం వంటి సమస్యల నుంచి రిలీఫ్ అందిస్తుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో మఖానా సాయపడతాయి. జీర్ణసమస్యలతో బాధపడేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. దీన్ని స్నాక్ ఐటమ్‌లా తీసుకోవచ్చు.

### బరువు తగ్గవచ్చు

బరువు తగ్గాలనుకునేవారికి మఖానా మెరుగైన ఎంపిక. ఎందుకంటే మఖానాలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి బాగా సాయపడతాయి. వీటిలో ఇథనాల్ అనే మూలకం ఉంటుంది. మఖానా తినడం ద్వారా ఊబకాయాన్ని నియంత్రించవచ్చు.

### గుండె ఆరోగ్యం మెరుగు

మఖానా తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. తామర గింజలలో ఆల్కలాయిడ్స్ వంటి అంశాలు కనిపిస్తాయి. ఇవి గుండె సంబంధిత ప్రమాదాలను నివారించడంలో సహాయపడతాయి. గుండె సమస్యలతో బాధపడేవారు మఖానా తింటే మంచిదంటున్నారు నిపుణులు.

ఆరోగ్యానికి మేలు చేసేది ఏదైనా సరే మితంగా తినాలి. ఎక్కువగా తింటే అనారోగ్యానికి ముప్పు. పోషకాలు అందాలంటే మఖానాను మితంగా తినడం మేలు.

అలెర్జీ సమస్యలతో బాధపడేవారు మఖానాను తినకపోవడమే మంచిది.

మఖానా ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. అందుకే తగిన మోతాదులో వీటిని తినండి.

మఖానాను స్నాక్ ఐటమ్‌లా తినవచ్చు. కావాలంటే వేయించి వీటిని తినవచ్చు.

**గమనిక:**

ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల ఆరోగ్యాన్ని బట్టి ఫలితాలుంటాయి. వీటిని పాటించేముందు.. సంబంధిత నిపుణుడిని సంప్రదించడం శ్రేయస్కరం. అలాగే, హెల్తీ లైఫ్ స్టైల్, సరైన ఆహారం కూడా తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఎంతో మేలు.

# పోషకాల గని.. తర్బూజా!

హెల్త్ న్యూస్,23 మార్చి (క్రాంతిన్యూస్ ): సీజన్‌ను బట్టి మన జీవన శైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలి. ప్రత్యేకించి వేసవి కాలంలో శరీరానికి చలువనిచ్చే పండ్లను, కూరగాయలను ఆహారంలో తప్పకుండా భాగం చేసుకోవాల్సిందే.



కాలానుగుణంగా లభించే పండ్లను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరగడమే కాకుండా కాలక్రమేణా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇక ఎండ వేడిమి నుంచి శరీరానికి తక్షణ శక్తినందించే పండ్లు ఎన్నో ఉన్నప్పటికీ తర్బూజా ప్రత్యేకత వేరు.

**పోషకాలు పుష్కలం!**

ఈ పండులోని వివిధ పోషకాలు శరీరంలో నీటి స్థాయులను పెంచి డీహైడ్రేట్ కాకుండా కాపాడతాయి.

ఫైబర్ మలబద్ధకం, మూత్ర సంబంధ సమస్యలు, అలసట, రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

ఫోలిక్ యాసిడ్ యాంటీ కోయాగ్యులెంట్ ఫ్యాక్టర్‌గా పనిచేసి రక్తనాళాల్లో గడ్డకట్టిన రక్తాన్ని కరిగించడంలో సహాయపడుతుంది. కండరాల నొప్పులు కూడా తగ్గిపోతాయి.

తర్బూజాలో విటమిన్-ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి సమస్యలను దూరం చేయడమే కాకుండా కంటి చూపు సామర్థ్యాన్ని పెంచుతుంది.

క్యాలరీలు తక్కువగా ఉండే ఈ పండును ఆహారంలో భాగం చేసుకుంటే చర్మ సంబంధ సమస్యలు దూరమవడంతో పాటు అధిక బరువు కూడా నియంత్రణలోకి వస్తుంది.

# మండే ఎండల్లో.. డీహైడ్రేషన్‌కి గురి కాకుండా..!

హెల్త్ న్యూస్,23 మార్చి (క్రాంతిన్యూస్ ): వేసవిలో అధిక వేడికి శరీరంలోని శక్తి ఇట్టే ఆవిరైపోతుంది. దాంతో డీహైడ్రేషన్‌కు గురవుతుంటాం. ఇలా జరగకుండా ఉండడం కోసం చాలామంది జ్యూస్‌లు తాగుతుంటారు. ఈ క్రమంలో శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా చేయడమే కాకుండా, వ్యాధినిరోధక శక్తిని సైతం పెంచే పుదీనా షర్బత్‌ని ఓసారి ట్రై చేసి చూడండి.

**కావాల్సిన పదార్థాలు**

పుదీనా ఆకులు - ఒక కప్పు
నిమ్మకాయ - ఒకటి
(రసం తీసి పక్కన పెట్టుకోవాలి)
తేనె - తగినంత
వేయించిన జీలకర్ర పొడి
- 1/2 టేబుల్ స్పూన్

మిక్సీ జార్‌లో పైన పేర్కొన్న పదార్థాలన్నీ వేసి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే దీనికి నీటిని చేర్చుతూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి. ఇప్పుడు దీన్ని గాజు గ్లాసుల్లోకి తీసుకొని ఐస్ ముక్కల్ని చేర్చుకుంటే సరి! ఇలా చిటికెలో చల్లటి నిమ్మ-పుదీనా షర్బత్ రడీ అవుతుంది.


ఈ షర్బత్‌లో వాడే నిమ్మ, పుదీనా ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఇక తేనె రుచికే కాదు.. ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే! ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు బీపీని అదుపు చేయడానికి, గుండె ఆరోగ్యానికి ఎంతో అవసరం.

శరీరంలో అనవసర కొవ్వుల్ని తగ్గించి బరువును అదుపులో ఉంచడంలో జీలకర్ర ప్రధాన పాత్ర పోషిస్తుంది.

శరీరంలో నీటి శాతం తగినంత ఉండేలా చేసే గుణాలు ఈ షర్బత్‌లో విరివిగా ఉంటాయి. తద్వారా ఈ మండుటెండల్లో శరీరం డీహైడ్రేషన్‌కి గురి కాకుండా కాపాడుకోవచ్చు.





KR TV క్రాంతి
సోమవారం 24 మార్చి 2025
క్రీడలు
epaper.krtvnews.com



# చరిత్ర సృష్టించిన సన్‌రైజర్స్..
# ప్రపంచంలోనే తొలి జట్టుగా



స్పోర్ట్స్ న్యూస్ ,23 మార్చి(క్రాంతిన్యూస్ ):ఐపీఎల్-2025ను సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుతమైన విజయంతో ప్రారంభించింది. ఉప్పల్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో ఎస్ఆర్‌హెచ్ గెలుపొందింది. 287 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్ 6 వికెట్లు కోల్పోయి 242 పరుగులు మాత్రమే చేయగల్గింది. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో సిమర్జీత్ సింగ్, హర్షల్ పటేల్ తలా రెండు వికెట్లు పడగొట్టగా.. షమీ, జంపా చెరో వికెట్ సాధించారు. రాజస్తాన్ బ్యాటర్లలో ధ్రువ్ జురెల్(70) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్‌హెచ్ 6 వికెట్ల నష్టానికి 286 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే రాజస్తాన్ బౌలర్లను సన్‌రైజర్స్ బ్యాటర్లు ఊచకోత కోశారు. క్రీజులోకి వచ్చిన ప్రతీ బ్యాటర్ బంతిని స్టాండ్స్‌కు తరలించాడు. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లలో ఇషాన్ కిషన్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. కేవలం 47 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లతో 106 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. ఇషాన్‌కు ఇదే తొలి ఐపీఎల్ సెంచరీ కావడం గమనార్హం. కాగా ఐపీఎల్-2025 మెగా వేలంలో కిషన్‌ను రూ.11.25 కోట్లకు ఎస్ఆర్‌హెచ్ కొనుగోలు చేసింది. కిషన్‌తో పాటు ట్రావిస్ హెడ్(67), క్లాసెన్(34), నితీశ్ కుమార్(30) పరుగులతో రాణించారు. రాజస్తాన్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే మూడు



వికెట్లు పడగొట్టగా.. థీక్షణ రెండు, సందీప్ శర్మ ఒక్క వికెట్ సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో భారీ స్కోర్ చేసిన సన్‌రైజర్స్ ఓ అరుదైన రికార్డును తమ పేరిట లిఖించుకుంది.

ఎస్ఆర్‌హెచ్ వరల్డ్ రికార్డు..

టీ20 క్రికెట్‌లో అత్యధిక సార్లు 250 ప్లస్ స్కోర్లు సాధించిన తొలి జట్టుగా ఎస్ఆర్‌హెచ్ వరల్డ్ రికార్డు సృష్టించింది. సన్‌రైజర్స్ ఇప్పటివరకు 4 సార్లు 250 పైగా పరుగులు చేసింది. ఇంతకుముందు రికార్డు ఇంగ్లండ్ క్రికెట్ క్లబ్ సర్రే పేరిట ఉండేది. సర్రే 3 సార్లు 250 ప్లస్ స్కోర్లు నమోదు చేసింది. తాజా మ్యాచ్‌తో సర్రే అల్‌టైమ్ రికార్డును కమ్మిన్స్ సేన బ్రేక్ చేసింది. అదేవిధంగా ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యధిక స్కోర్ కావడం గమనార్హం.

# చెన్నై సూపర్ కింగ్స్ విజయం.

స్పోర్ట్స్ న్యూస్ ,23 మార్చి(క్రాంతిన్యూస్ ):ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తొలి విజయాన్ని నమోదు చేసింది. ముంబై ఇండియన్స్‌తో చెన్నై వేదికగా ఆదివారం (మార్చి 23) జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ముంబై విధించిన 156 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, ఓపెనర్ రచిన్ రవీంద్ర అర్ధశతకాలు చేశారు. ఇక ఈ మ్యాచ్‌లో ఎమ్మెస్ ధోనీ చేసిన మెరుపు స్టంపింగ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. 4 వికెట్లు తీసి చెన్నై విజయంలో కీలక పాత్ర పోషించిన నూర్ అహ్మద్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.




ముంబై ఇండియన్స్ జట్టుకు ఓ అరుదైన సంప్రదాయం ఉంది. వరుసగా 12 సీజన్లు (2013 నుంచి) తాను ఆడిన తొలి మ్యాచ్ ఓడిపోయింది. అయినప్పటికీ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకొని 5 సార్లు టైటిల్ గెలుచుకుంది. తాజాగా 18వ సీజన్ తొలి మ్యాచ్‌లోనూ ముంబై ఓడింది. ఈ జట్టు సంప్రదాయాన్ని గుర్తుచేసుకొని అభిమానులు ఒకింత హ్యాపీగా ఫీలవుతున్నారు.

ముంబై విధించిన 156 పరుగులు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కీలక ఇన్నింగ్స్ (53 పరుగులు, 26 బంతుల్లో, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆడాడు. ఓపెనర్‌గా వచ్చి చివరివరకూ క్రీజులో నిలిచిన రచిన్ రవీంద్ర 65 పరుగులు (45 బంతుల్లో, 4 సిక్స్‌లు, 2 ఫోర్లు) చేసి నాటౌట్‌గా నిలిచాడు. రవీంద్ర జడేజా 17, శివమ్ దూబె 9 పరుగులు చేశారు.

మొదట్లో తేలిపోయిన ముంబై బౌలర్లు ఆ తర్వాత కాస్త పుంజుకోని క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా.. రచిన్ రవీంద్ర చివరివరకూ క్రీజులో ఉండి, సిక్స్‌తో మ్యాచ్‌ను ముగించాడు. ఇన్నింగ్స్ చివర్లో రవీంద్ర జడేజా ఔటైన తర్వాత క్రీజులోకి ధోని రావడంతో అభిమానుల అరుపులతో చెపాక్ స్టేడియం దద్దరిల్లింది. కేవలం 2 బంతులను మాత్రమే ఎదుర్కొన్న ధోనీ పరుగులేవీ చేయలేదు. 19వ ఓవర్ తొలి బంతికి రచిన్ రవీంద్ర బౌండరీతో మ్యాచ్‌ను ముగించాడు.

ముంబై బౌలర్లలో విఘ్నేశ్ పుతూర్ 32 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీశాడు. ఇతడికి ఇదే అరంగేట్ర మ్యాచ్. దీపక్ చాహర్, విల్ జాక్స్ తలో వికెట్ పడగొట్టారు.

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్:

అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. రోహిత్ శర్మ తొలి ఓవర్‌లోనే డకౌట్‌గా వెనుదిరిగాడు. 36 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన ముంబై జట్టును తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ ఆదుకున్నారు. ఈ జోడీ 4వ వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది.

తిలక్ వర్మ 31 పరుగులు (25 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) చేశాడు. ముంబై జట్టులో ఇతడే టాప్ స్కోరర్. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 29 పరుగులు (26 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్స్) చేశాడు. నమన్ ధీర్ 17, రియాన్ రికెల్‌టన్ 13, విల్ జాక్స్ 11, రాబిన్ మింజ్ 3, మిచెల్ శాంట్నర్ 11 పరుగులు చేశారు.

చివర్లో దీపక్ చాహర్ 15 బంతుల్లో 28 పరుగులు (2 ఫోర్లు, 2 సిక్స్‌లు) చేయడంతో ముంబై స్కోరు 150 దాటింది.

చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ 4 వికెట్లు పడగొట్టగా.. ఖలీల్ అహ్మద్ 3, రవిచంద్రన్ అశ్విన్ 1, నాథన్‌ఎల్లిస్ 1 వికెట్ తీశారు.

క్రాంతి
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# సుశాంత్ కేసులో క్లీన్ చిట్..

## సోషల్ మీడియాలో రియా చక్రవర్తికి క్షమాపణలు వెల్లువ



మూవీ న్యూస్,23 మార్చి (క్రాంతిన్యూస్ ): బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ సుసైడ్ కేసులో బాలీవుడ్ నటి రియా చక్రవర్తికి భారీ ఊరటా లభించింది. ఈ కేసులో రియా చక్రవర్తికి సీబీఐ క్లీన్ చీట్‌ను అందించింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఊహించని విధంగా ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. 14 జూన్ 2020న బాంద్రాలోని తన ఇంట్లో చనిపోయాడు. అయితే ఈ కేసును సుసైడ్ కేసుగా పోలీసులు భావించిన కూడా సుశాంత్ తల్లిదండ్రులు అది ఆత్మహత్యకాదంటూ రియా చక్రవర్తి, ఆమె ఫ్యామిలీపై.. కేసు పెట్టారు.

సుశాంత్ బ్యాంకు ఖాతా నుంచి రూ. 15 కోట్లు బదిలీ చేసుకున్నారని అతడి తండ్రి కేకే సింగ్ ఆరోపించడంతో ఈ కేసులో మనీలాండరింగ్ జరిగినట్లు భావించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రియాను ప్రశ్నించింది. ఆ తర్వాత, కేసును సీబీఐకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. సుశాంత్‌కు రియా మాదకద్రవ్యాలు ఇచ్చారనేది మరో ఆరోపణ. ఇలా నటుడి మృతి కేసులో ఆరోపణలు ఎదుర్కొని రియా, ఆమె సోదరుడు షోవిక్ చక్రవర్తి జైలుకు కూడా వెళ్లారు. అయితే తాజాగా ఈ కేసుకు సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తుది తీర్పును వెలువరించింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అతనే ఆత్మహత్య చేసుకున్నాడు, ఎవరూ అతన్ని చనిపోయేలా బలవంతం చేయలేదు అని తెలిపింది. అలానే రియా చక్రవర్తి, ఆమె కుటుంబానికి క్లీన్ చిట్ ఇచ్చింది సీబీఐ. ఇందులో ఎటువంటి నేర కోణం లేదా కుట్ర గాని జరగలేదు. సోషల్ మీడియా చాట్‌లను దర్యాప్తు కోసం అమెరికాకు పంపించగా, అక్కడ కూడా ట్యాంపరింగ్‌కు సంబంధించిన ఆధారాలు ఏం లభించలేదు. అంటూ తీర్పును వెలువరించింది.

అయితే తీర్పు అనంతరం రియా చక్రవర్తికి సోషల్ మీడియాలో మద్దతు లభిస్తుంది. నేరం రుజువుకాకముందే రియాను నేషనల్ మీడియా ఎలా నేరస్తురాలిగా చిత్రీకరించిందో నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. అంతేగాకుండా తనపై నెగిటివ్ ప్రచారం చేసి తన కెరీర్‌ని తన ఫ్యామిలీ పరువును నాశనం చేసినందుకు నెటిజన్లు రియాకు క్షమాపణలు తెలుపుతున్నారు. మరోవైపు మీడియా కూడా రియాకు క్షమాపణలు తెలపాలని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# సాంగ్ షూట్‌కి లంకకి వెళుతున్న

## రౌడీ హీరో విజయ్ దేవరకొండ

మూవీ న్యూస్,23 మార్చి (క్రాంతిన్యూస్ ):రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం కింగ్‌డమ్. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా.. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం సమ్మర్ కానుకగా మే 30న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే తాజాగా మూవీ నుంచి అప్‌డేట్‌ను పంచుకున్నాడు విజయ్ దేవరకొండ.



ఈ సినిమా లవ్ సాంగ్ షూట్ కోసం శ్రీలంకకి బయలుదేరినట్లు విజయ్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. పాస్‌పోర్ట్ పట్టుకుని ఎయిర్‌పోర్ట్‌లో విమానం కోసం ఎదురుచూస్తున్న ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. అణచివేయబడుతున్న ప్రజలకోసం విజయ్ నాయకుడిగా ఎలా నిలబడ్డాడు అనే కథతో ఈ సినిమా రాబోతుంది.

# మొదటి భార్యతో విడాకులు..

## మందుకు బానిసై దేవదాస్‌లా మారా



## ఆమిర్ ఖాన్

మూవీ న్యూస్,23 మార్చి (టీజీ 24): బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ నటుడిగా రాణించిన ఈ నటుడు ప్రస్తుతం సినిమాలకు చాలా గ్యాప్ తీసుకున్నాడు. చాలా రోజుల తర్వాత ఆయన సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. అయితే రీసెంట్‌గా తన 60వ పుట్టినరోజును జరుపుకున్న ఈ హీరో మొదటి భార్య రీనా దత్తాతో విడాకులు గురించి స్పందించాడు. రీనాను తాను ఎంతగానో ప్రేమించానని.. కానీ అనుకోకుండా మేమిద్దరం విడిపోయామని ఈ విడాకులు తనను తీవ్రంగా కుంగదీసినట్లు, దాని కారణంగా మద్యానికి బానిస అయినట్లు అమీర్ తెలిపారు.

రీనాతో విడిపోయిన సమయంలో నేను చాలా బాధపడ్డాను. సుమారు మూడేళ్లపాటు ఒక్కడినే ఒంటరిగా గడిపాను. షూటింగ్‌లకు దూరంగా పనిపై దృష్టి పెట్టలేకపోయాను. స్క్రిప్ట్‌లు కూడా వినలేదు. ఇంట్లో ఒంటరిగా కూర్చొని బాధపడుతూ ఉండేవాడిని. నిద్ర కూడా పట్టేది కాదు. ఏం చేయాలో అర్థం కాక, ప్రశాంతంగా నిద్రపోవడం కోసం మద్యం తాగడం మొదలుపెట్టాను. ఆల్కహాల్ గురించి ఏమీ తెలియని నేను ఒక్కసారిగా రోజుకో బాటిల్ తాగే స్థాయికి చేరాను. ఏడాదిన్నర పాటు మద్యానికి బానిస అయ్యాను. ఒక విధంగా చెప్పాలంటే దేవదాస్‌లా మారిపోయాను. తీవ్రమైన మానసిక కుంగుబాటులోకి వెళ్లాను. ఆ పరిస్థితి నుంచి బయటపడటానికి సినిమాను ఎక్కువగా ప్రేమించడం మొదలుపెట్టాను. అదే నా జీవితాన్ని మార్చింది. సినిమా పట్ల నాకున్న ప్రేమ నా వ్యసనాలకు చెక్ పెట్టేలా చేసింది. అయితే ఇష్టపడిన వారు పక్కన లేకుండానే జీవితాన్ని కొనసాగించాలని తెలుసుకున్నానంటూ ఆమిర్ చెప్పుకోచ్చాడు.

1986లో ఆమిర్ ఖాన్, రీనా దత్తా ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఐరా ఖాన్, జునైద్ ఖాన్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. 16 సంవత్సరాల వైవాహిక జీవితం తర్వాత, 2002లో వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. అనంతరం ఆమిర్ 2005లో కిరణ్ రావును వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఆజాద్ రావు ఖాన్ అనే కుమారుడు ఉన్నాడు. కానీ, 2021లో ఆమిర్ కిరణ్ కూడా విడిపోయారు. ప్రస్తుతం ఆమిర్ ఖాన్ గౌరీ అనే స్నేహితురాలితో రిలేషన్‌లో ఉన్నాడు.

# శివబాలాజీ, మధుమిత క్రేజీ కాంబో..

## గోదారికే సోగ్గాన్నే సాంగ్



మూవీ న్యూస్,23 మార్చి (క్రాంతిన్యూస్ ): టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న సెలబ్రిటీ కపుల్స్‌లో ముందు వరుసలో ఉంటారు శివ బాలాజీ-మధుమిత. ఈ రియల్ లైఫ్ కపుల్ కాంబో క్రేజీ పాటతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. గోదారికే సోగ్గాన్నే అనే జానపద గీతంలో నటించడం విశేషం. సోషల్ మీడియాలోని ఇన్‌ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్‌ను మొదలుపెట్టారని చెప్పింది మధుమిత. గోదారి యాసలో సాగే ఈ మ్యూజికల్ ఆల్బమ్ 8 నిమిషాల కంటెంట్‌తో ఉంటుంది. మేమిద్దరం సింగిల్ టేక్‌లో చేశామని శివబాలాజీ అన్నాడు. ఈ ఆల్బమ్‌ను మంచు విష్ణు హెూంబ్యానర్ అవా ఎంటర్‌టైన్‌మెంట్‌పై రూపొందించారు.

# గాంజా శంకర్' సినిమాను అందుకే ఆపేశాం : సంపత్ నంది

మూవీ న్యూస్,23 మార్చి (క్రాంతిన్యూస్ ): సాయిధరమ్ తేజ్-సంపత్ నంది కాంబినేషన్‌లో వచ్చి మధ్యలోనే ఆగిపోయిన ప్రాజెక్ట్ 'గాంజా శంకర్'. మాస్ కథాంశంతో వచ్చిన ఈ సినిమా తెలంగాణ పోలీసులు నోటీసులు ఇవ్వడంతో మధ్యలోనే ఆగిపోయింది. అయితే దీనికి సంబంధించి అసలు కారణం వెల్లడించాడు దర్శకుడు సంపత్ నంది.



ఆయన మాట్లాడుతూ.. 'గాంజా శంకర్' టైటిల్ మార్చమని పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి నాకు, నిర్మాతకు, హీరోకి నోటీసులు వచ్చాయి. అందుకే ఆ సినిమా ఆపేశాం. నేను ఏం చెప్పాలి అనుకున్నానో పోలీసులకు తెలియదు. గాంజాకు వ్యతిరేకంగానే ఈ సినిమా తీయబోతున్నాను. కానీ టైటిల్ అభ్యంతరకరంగా ఉందని మధ్యలోనే ఇలా నోటీసులు ఇచ్చారు. దీంతో ఆ ప్రాజెక్ట్‌ను ఆపి శంకరుడిపైనే (ఓదెలా 2) సినిమా తీస్తున్నానంటూ సంపత్ నంది చెప్పుకోచ్చాడు.

అసలు ఏం జరిగిందంటే.. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీఎస్ న్యాబ్) పోలీసులు 'గాంజా శంకర్' సినిమా బృందానికి నోటీసులు జారీ చేశారు. టైటిల్‌లోని 'గాంజా' అనే పదాన్ని తొలగించాలని సూచించారు. చిత్రంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అనుచిత దృశ్యాలు ఉంటే, ఎన్డీపీఎస్-1985 చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ టైటిల్ విద్యార్థులు, యువతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, అందువల్ల గంజాయికి సంబంధించిన సన్నివేశాలు లేదా సంభాషణలు లేకుండా చూడాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. అయితే ఈ నోటిసులు ఇచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌నే ఆపేశాడు దర్శకుడు సంపత్ నంది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com